TG/TEL/25/A3731

# నిజం

దృష్టి తెలుగు న్యూస్

WANTED

రిపోర్టర్లు కావలెను

నిజం దృష్టి తెలుగు న్యూస్

దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని అన్ని జిల్లా కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సెల్: 9247842354

హైదరాబాద్ ఎడిటర్: వరుదు సుజాత సంపుటి:-1 సంచిక:-113 పేజీలు:-4 బుధవారం 01- 04 - 2026

SIMULTANEOUSLY PRINTED AT ADHILABAD I HYDERABAD |NALGONDA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | WARANGAL | MANGALAGIRI | NELLORE | NIZAMABAD | ANANTAPUR | GUNTUR| KADAPA | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM

## “ఇరాన్ సైనిక సామర్థ్యాన్ని సగానికి పైగా నిర్వీర్యం చేశాం”



ఇరాన్‌పై చేపట్టిన సైనిక చర్యలో తాము నిర్దేశించుకున్న లక్ష్యాలలో సగానికి పైగా ఇప్పటికే సాధించామని ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు ప్రకటించారు.

ఇరాన్‌పై చేపట్టిన సైనిక చర్యలో తాము నిర్దేశించుకున్న లక్ష్యాలలో సగానికి పైగా ఇప్పటికే సాధించామని ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు ప్రకటించారు. అమెరికా బ్రాడ్‌కాస్టర్ న్యూస్‌మాక్స్‌కు మిగతా 2లో

## పాకిస్థాన్ చర్చలతో మాకు సంబంధం లేదు.. ఇరాన్



పశ్చిమ ఆసియాలో నెలకొన్న ఉద్రిక్తతలను తగ్గించేందుకు అమెరికా-ఇరాన్ మధ్య సయోధ్య కుదిర్చే యత్నం చేస్తున్నామని పాకిస్థాన్ ఇదివరకే ప్రకటించిన సంగతి తెలిసిందే.

పశ్చిమ ఆసియాలో నెలకొన్న ఉద్రిక్తతలను తగ్గించేందుకు అమెరికా-ఇరాన్ మధ్య సయోధ్య కుదిర్చే యత్నం చేస్తున్నామని పాకిస్థాన్ ఇదివరకే ప్రకటించిన సంగతి తెలిసిందే. తాజాగా ఇరాన్ దీనిపై స్పందించింది. మిగతా 2లో

### “సుమారు రూ. 1.30 లక్షల కోట్లు తెచ్చి

## సర్కారును నెట్టుకొచ్చారు.

కాగ్ గణాంకాలను ప్రస్తావిస్తూ.. రేవంత్ ప్రభుత్వంపై కవిత ఫైర్

తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్తంగా మారిందని, రోజువారీ ఖర్చుల కోసం కూడా ప్రభుత్వం ఆర్బీఐ ముందు చేయి చాచాల్సిన దుస్థితి ఏర్పడిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కాగ్ వెల్లడించిన గణాంకాలను ప్రస్తావిస్తూ ఆమె సోషల్ మీడియాలో ఒక సుదీర్ఘ పోస్ట్‌ను పెట్టారు.



తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్తంగా మారిందని, రోజువారీ ఖర్చుల కోసం కూడా ప్రభుత్వం ఆర్బీఐ ముందు చేయి చాచాల్సిన దుస్థితి ఏర్పడిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కాగ్ వెల్లడించిన గణాంకాలను ప్రస్తావిస్తూ ఆమె సోషల్ మీడియాలో ఒక సుదీర్ఘ పోస్ట్‌ను పెట్టారు. కాగ్ నివేదిక ప్రకారం... గడిచిన ఆర్థిక సంవత్సరంలో ఏడాది మొత్తం మీద కేవలం రెండు రోజులు తప్ప, మిగిలిన 363 రోజులు ప్రభుత్వం ఆర్బీఐ నుండి వేస్ అండ్ మీన్స్ అడ్వాన్సులు, మిగతా 2లో

### 50 శాతం సీట్ల పెంపుతో

## దక్షిణాదికి అన్యాయం

- ★పునర్విభజనలో భాగంగా రాష్ట్రాల్లోని ప్రస్తుత లోక్‌సభ సీట్లను గంపగుత్తగా 50శాతం మేర పెంచితే దక్షిణాది రాష్ట్రాలకు నూటికి నూరు శాతం అన్యాయం జరుగుతుందని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.
- ★దక్షిణాది రాష్ట్రాల్లో ఒక్క సీటూ రాకపోయినా.. గుజరాత్, బిహార్, ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్ర వంటి ఆరేడు ఉత్తరాధి రాష్ట్రాల సీట్లతోనే కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవచ్చని పేర్కొన్నారు.
- ★50 శాతం పెంపు విధానం అమలైతే దక్షిణాది రాష్ట్రాల అవసరమే ఉండబోదన్నారు.
- ★“ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాల్లో 130 లోక్ సభ సీట్లు ఉండగా.. 50శాతం పెంచితే 195 అవుతాయి.
- ★అదే తీరులో ఉత్తరాది రాష్ట్రాల్లో సీట్ల సంఖ్య 413 నుంచి 620 వరకు పెరుగుతుంది.
- ★ప్రస్తుతం ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య లోక్‌సభ సీట్లలో తేడా 283గా ఉంటే.. పెంపు తర్వాత ఈ తేడా 407కు చేరుకుంటుంది. అంటే.. దక్షిణాది రాష్ట్రాల్లోని 195 సీట్లలో ఒక్క సీటు రాకున్నా... గుజరాత్, బీహార్ రాష్ట్రాల్లో మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేయవచ్చు.

**కేసీఆర్‌ను గృహ నిర్బంధం చేశారు**

**బీజేపీ నేతలు అవగాహన పెంచుకోవాలి**

**ద్వితీయ శ్రేణి పౌరులుగా మారుతారు**



పునర్విభజనలో భాగంగా రాష్ట్రాల్లోని ప్రస్తుత లోక్‌సభ సీట్లను గంపగుత్తగా 50శాతం మేర పెంచితే దక్షిణాది రాష్ట్రాలకు నూటికి నూరు శాతం అన్యాయం జరుగుతుందని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. దక్షిణాది రాష్ట్రాల్లో ఒక్క సీటూ రాకపోయినా.. గుజరాత్, బిహార్, ఉత్తర ప్రదేశ్, మహా రాష్ట్ర వంటి ఆరేడు ఉత్తరాధి రాష్ట్రాల సీట్లతోనే కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవచ్చని పేర్కొన్నారు. 50 శాతం పెంపు విధానం అమలైతే దక్షిణాది రాష్ట్రాల అవసరమే ఉండబోదన్నారు. “ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాల్లో 130 లోక్ సభ సీట్లు ఉండగా.. 50శాతం పెంచితే 195 అవుతాయి. అదే తీరులో ఉత్తరాది రాష్ట్రాల్లో సీట్ల సంఖ్య 413 నుంచి 620 వరకు పెరుగుతుంది. మిగతా 2లో

### కేంద్ర నిధులు పంచాయతీలకు అందట్లేదు



- ❇పదిహేనవ ఆర్థిక సంఘం ద్వారా పంచాయతీల కోసం కేంద్రం విడుదల చేసిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లిస్తోందని ముందు నుంచే బీజేపీ చెబుతోందని ఆ పార్టీ అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు అన్నారు.
- ❇15వ ఆర్థిక సంఘం ద్వారా రాష్ట్రాలకు విడుదల చేసిన నిధులను దారి మళ్లించకుండా వెంటనే గ్రామపంచాయతీలకు విడుదల చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం జేఏసీ చలో అసెంబ్లీ నిర్వహించింది.

పదిహేనవ ఆర్థిక సంఘం ద్వారా పంచాయతీల కోసం కేంద్రం విడుదల చేసిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం మిగతా 2లో

### కేరళలో లెఫ్ట్ కూటమి గెలుపొందాలని

## మోదీ కోరుకుంటున్నారు

**శబరిమలపై మాట్లాడరే ? మోడీకి రాహుల్ సూటి ప్రశ్న..!**

- శబరిమల బంగారం ని దోపిడీపై మోదీ మౌనమేల?
- కేరళలో అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ రాజకీయ పార్టీల ప్రచారంలోనూ మాటల వేడి పెరుగుతోంది.
- కేరళలో ఈసారి అధికార ఎల్డీఎఫ్, విపక్ష యూడీఎఫ్ మధ్య హోరాహోరీ పోరు తప్పదన్న అంచనాల నేపథ్యంలో రాష్ట్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న విపక్ష నేత రాహుల్ గాంధీ ప్రధాని మోడీని టార్గెట్ చేశారు.



కేరళలో అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ రాజకీయ పార్టీల ప్రచారంలోనూ మాటల వేడి పెరుగుతోంది. కేరళలో ఈసారి అధికార ఎల్డీఎఫ్, విపక్ష యూడీఎఫ్ మిగతా 2లో

### ప్రపంచ అశాంతికి సాంస్కృతిక

## వారసత్వమే పరిష్కారం

**అసోంలో భూకబ్జాలకు కాంగ్రెస్ అండ: మోదీ**

- ప్రపంచం అస్థిరత్వంతో సతమతమవుతూ, అశాంతి జ్వాలలతో దహించుకుపోతున్న క్లిష్ట సమయంలో సాంస్కృతిక వారసత్వమే మానవాళికి మార్గం చూపుతుందని ప్రధాని నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు.
- మహావీర్ జయంతి సందర్భంగా గుజరాత్‌లోని గాంధీనగర్‌లోని కోబా తీర్థ్‌లో ఏర్పాటు చేసిన ‘సమ్రాట్ సంప్రతి మ్యూజియం’ను ఆయన ప్రారంభించారు.



ప్రపంచం అస్థిరత్వంతో సతమతమవుతూ, అశాంతి జ్వాలలతో దహించుకుపోతున్న క్లిష్ట సమయంలో సాంస్కృతిక వారసత్వమే మానవాళికి మార్గం మిగతా 2లో

### ఏ తప్పు చేయకపోయినా కావాలనే వేధిస్తున్నారు



- ⌘తనకు సీఐడీ నోటీసులు అందడంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఎక్స్ వేదికగా తీవ్రంగా స్పందించారు.
- ⌘ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాననే కక్షతోనే తనను ఇబ్బంది పెడుతున్నారని ఆయన ఆరోపించారు.

తనకు సీఐడీ నోటీసులు అందడంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మిగతా 2లో

### పాలమూరు, నల్లగొండ, రంగారెడ్డి జిల్లాలకు కృష్ణా జలాలే శరణ్యం



- ▶▶సాగునీటి రంగంలో తెలంగాణకు అన్యాయం చేసింది కాంగ్రెస్. కేసీఆర్ నాయకత్వంలో అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడి తెలంగాణ సాధించుకున్నాం.
- ▶▶తెలంగాణ నీటిని ఆంధ్రాకు వదిలిపెట్టి రేవంత్ రెడ్డి గురుదక్షిణ చెల్లించుకుంటున్నాడని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు.

హైదరాబాద్ : సాగునీటి రంగంలో తెలంగాణకు అన్యాయం చేసింది కాంగ్రెస్. కేసీఆర్ నాయకత్వంలో అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడి తెలంగాణ సాధించుకున్నాం. మిగతా 2లో

### కేరళ ఎన్నికలు మీకు అవసరమేమో..? మాకు

## ప్రజా సమస్యలే ముఖ్యం

- ➤కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో రూ. లక్ష కోట్ల ప్రజాధనం వృథా చేశారంటూ రాజ్యసభలో కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సీ.ఆర్.పాటిల్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాల్లో సెగలు పుట్టిస్తున్నాయి.
- ➤ఈ మేరకు ఆయన చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ... ఇవాళ బీఆర్ఎస్ ముఖ్య నేత, మాజీ మంత్రి హరీశ్ రావు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.
- ➤కాళేశ్వరంపై పాటిల్, రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు తేడా లేదని ఆయన అన్నారు
- ➤బీఆర్ఎస్ పార్టీపై బురదజల్లే అంశంలో కాంగ్రెస్, బీజేపీల అనుబంధం బయటపడిందని హరీష్ రావు అన్నారు.
- ➤కాళేశ్వరంపై రూ. 90 వేల కోట్లు ఖర్చు చేస్తే.. రూ. లక్ష కోట్లు కొట్టుకుపోయాయని అంటున్నారని ఆయన మండిపడ్డారు.
- ➤కాళేశ్వరం ప్రాజెక్టుకు అన్ని అనుమతులు కేంద్ర ప్రభుత్వమే ఇచ్చిందని గుర్తు చేశారు.

**కాంగ్రెస్, బీజేపీల అనుబంధం బయటపడ్డది**

**అన్ని అనుమతులు కేంద్ర ప్రభుత్వమే ఇచ్చింది**

**కాళేశ్వరంపై పాటిల్, రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు తేడా లేదు**



కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో రూ. లక్ష కోట్ల ప్రజాధనం వృథా చేశారంటూ రాజ్యసభలో కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సీ.ఆర్.పాటిల్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాల్లో సెగలు పుట్టిస్తున్నాయి. ఈ మేరకు ఆయన చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ... ఇవాళ బీఆర్ఎస్ ముఖ్య నేత, మాజీ మంత్రి హరీశ్ రావు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. కాళేశ్వరంపై పాటిల్, రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు తేడా లేదని ఆయన అన్నారు. బీఆర్ఎస్ పార్టీపై మిగతా 2లో

### మా పంటలు ఎండిపోతుంటే అక్రమంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తారా?



- ❖శ్రీశైలం జలాశయంలో నీటి నిల్వలు తగ్గినా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తోందని తెలంగాణ మంత్రి జూపల్లి కృష్ణారావు ధ్వజమెత్తారు.
- ❖తెలంగాణలోని ఖమ్మం, నల్గొండ, పాలమూరు జిల్లాల్లో సాగునీరు అందక పంటలు ఎండిపోతుంటే మీరు విద్యుత్ ఉత్పత్తి ఎలా చేస్తారని ఏపీ సర్కారును ప్రశ్నించారు. మిగతా 2లో

నిజం
దృష్టి తెలుగు న్యూస్
TG/TEL/25/A3731
బుధవారం 01- 04 - 2026



# హీరోయిన్‌కు లాభాల్లో వాటా.. నిర్మాత పెద్ద మనసు!

సినీ పరిశ్రమలో అగ్ర హీరోలకు పారితోషికంతో పాటు లాభాల్లో వాటా ఇచ్చే సంప్రదాయం చాలా కాలంగా ఉంది. ఈ విధానం వల్ల నిర్మాతలపై ఆర్థిక భారం తగ్గుతుందనే ఉద్దేశంతో మహేష్ బాబు వంటి స్టార్లు తమ సొంత బ్యానర్లను నిర్మాణ భాగస్వాములుగా చేర్చుకుంటున్నారు. టాలీవుడ్‌లో అల్లు అర్జున్, బాలీవుడ్‌లో ఖాన్ త్రయం వంటి వారు కూడా ఇదే బాటలో పయనిస్తూ నిర్మాతలకు ఊరటనిస్తున్నారు. అయితే ఒక స్టార్ హీరో స్థాయిలోనే ఇప్పుడు ఒక హీరోయిన్‌కు కూడా లాభాల్లో వాటా దక్కడం భారతీయ చిత్ర పరిశ్రమలో హాట్ టాపిక్ గా మారింది. 23 ఏళ్ల నట ప్రస్థానంలో ఐకాన్ స్టార్! ూాఀజవతీఅంవఎవత్ నిర్మాత దిల్ రాజు తన తదుపరి భారీ ప్రాజెక్ట్ కోసం లేడీ సూపర్ స్టార్నయనతారతో ఇటువంటి ఒక అరుదైన ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు సమాచారం. సల్మాన్ ఖాన్ కథానాయకుడిగా వంశీ పైడిపల్లి దర్శకత్వంలో తెరకెక్కనున్న ఈ సినిమాలో నయన్ ట్రెండ్ సెట్ చేయబోతోంది. కేవలం పారితోషికం మాత్రమే కాకుండా.. సినిమా వచ్చే లాభాల్లో కూడా వాటా అందుకోనుంది. ఈ రకమైన బిజినెస్ డీల్ ఒక హీరోయిన్ కు దక్కడం భారతీయ సినిమాలో చాలా అరుదైన విషయంగా చెప్పుకోవచ్చు. శాఖాహారంతో 'పెద్ది' బీస్ట్ లుక్ సాధ్యమేనా? నయనతార ఒక్కో సినిమాకి 5 నుంచి 10 కోట్లు అందుకుంటున్నారు. ఇప్పుడు ఆ నంబర్‌ను మరింత పెంచినట్లు తెలుస్తోంది. భారీ మొత్తాన్ని రెమ్యూనరేషన్ రూపంలో ఇచ్చి రిస్క్ తీసుకోవడం కంటే.. సినిమా బిజినెస్ .. లాభాల్లో వాటా ఇవ్వడమే మేలని నిర్మాత దిల్ రాజు భావించినట్లు తెలుస్తోంది. ఈ మోడల్ వల్ల అటు నటికీ గౌరవం ..ఇటు నిర్మాతకు కూడా ఆర్థిక వెసులుబాటు కలుగుతుంది. నయనతార వంటి అగ్ర నటి ఈ రేంజ్ డీల్ కుదుర్చుకోవడం ఇప్పుడు ఇతర హీరోయిన్లకు కూడా స్ఫూర్తినిస్తోంది. భవిష్యత్తులో భారీ పారితోషికాలు డిమాండ్ చేసే సమంత, దీపికా పదుకొనే, ఆలియా భట్ వంటి స్టార్ హీరోయిన్లు కూడా ఇదే ప్రాతిపదికన సినిమాలకు సంతకాలు చేసే అవకాశం ఉంది. అయితే ఇటువంటి ఒప్పందాలు అందరు హీరోయిన్లకూ వర్తించవు. తలైవి రేంజు ఇమేజ్ ఉంటేనే ఇది సాధ్యమవుతుందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ూాశ్రీంశీ =ముఃం - బైకర్ కోసం రోజుకి 32 కి.మీ.. శర్వా డెడికేషన్ కు హ్యాట్సాఫ్! ఏది ఏమైనా.. నయనతార క్రేజ్ ఇప్పుడు ఒక అగ్ర హీరో స్థాయికి చేరుకుందని ఈ డీల్ స్పష్టం చేస్తోంది. ఒక పక్క సల్మాన్ ఖాన్ లాంటి స్టార్..మరోపక్క దిల్ రాజు వంటి సక్సెస్ ఫుల్ నిర్మాతతో కలిసి నయన్ చేస్తున్న ఈ ప్రయోగం సక్సెస్ అయితే హీరోయిన్ల పారితోషికాల విషయంలో ఒక కొత్త శకం మొదలవుతుంది. సినిమా రిజల్ట్‌ను బట్టి తన ఆదాయం ఉండేలా ప్లాన్ చేసుకున్న నయన్ అడుగులు ఇప్పుడు ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారాయి. ఒక హీరోయిన్ కి లాభాల్లో వాటా ఇవ్వాలనే నిర్మాత ఆలోచన చాలా ఆదర్శవంతమైనది అని కూడా ప్రశంసలు కురుస్తున్నాయి.



# 23 ఏళ్ల నట ప్రస్థానంలో ఐకాన్ స్టార్!

మెగా-అల్లు ట్యాగ్ తో వెండి తెరకు పరిచయమైన అల్లు అర్జున్ చిత్ర పరిశ్రమలో ఎలా ఎదిగాడు? అన్నది చెప్పాల్సిన పనిలేదు. ఎంత బ్యాక్ గ్రౌండ్ ఉన్నా? ట్యాలెంట్ లేనిది పైకి రాలేదు. బ్యాకప్ అన్నది ఎంట్రీ కార్డుగా వినియోగించుకుని కష్టపడి పైకొచ్చిన నటుడు బన్నీ. నేడు బన్నీ గ్లోబల్ స్థాయిలో ఐకాన్ స్టార్ గా ఎదిగిన అల్లు అర్జున్ ప్రయాణం ఎంతో స్ఫూర్తిదాయకం. సరిగ్గా 2003 మార్చి 28న గంగోత్రి సినిమాతో హీరోగా పరిచయమైన బన్నీ 2026 మార్చి 28 నాటికి విజయ వంతంగా 23 ఏళ్ల సినీ ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్నారు. ఈ రెండు దశాబ్దాల కాలంలో బన్నీ కేవలం నటుడిగానే కాదు. తనదైన స్టైల్, డ్యాన్స్ , మేనరిజమ్స్‌తో భారతీయ సినిమాపై చెరగని ముద్ర వేశారు. ూాశ్రీంశీ =ముఃం - హీరోయిన్‌కు లాభాల్లో వాటా.. నిర్మాత పెద్ద మనసు! ూాఀజవతీఅంవఎవత్ ఆరంభంలో విమర్శలు ఎదురైనప్పటికీ సుకుమార్ దర్శకత్వంలో రిలీజ్ అయిన ఆర్య చిత్రంతో అల్లు అర్జున్ కెరీర్ మలుపు తిరిగింది. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద సృష్టించిన ప్రభంజనం బన్నీని యూత్ ఐకాన్‌గా మార్చేసింది. అక్కడి నుండి బన్నీ, దేశముదురు, పరుగు వంటి చిత్రాలతో మాస్ , క్లాస్ ఆడియన్స్‌కు దగ్గరయ్యారు. ముఖ్యంగా డ్యాన్స్‌లో ఆయన చేసే ప్రయోగాలు తెలుగు సినిమా స్థాయిని పెంచాయి అనడంలో అతిశయోక్తి లేదు.ప్రతి సినిమాకు తనను తాను మలుచుకోవడం బన్నీ ప్రత్యేకత. వేదం-లో కేబుల్ రాజుగా,-రుద్రమదేవిలిలిలో గోన గన్నారెడ్డిగా బన్నీ నటనలో వైవిధ్యంతో విమర్శకుల ప్రశంసలు అందుకున్నాడు. శాఖాహారంతో 'పెద్ది' బీస్ట్ లుక్ సాధ్యమేనా? స్టైలిష్ స్టార్ నుండి -ఐకాన్ స్టార్-గా మారే క్రమంలో ఆయన ఎంచుకున్న కథలు, పాత్రలు ఆయనలోని పరిణతిని చాటి చెప్పాయి. -రేసు గుర్రం, సరైనోడు, అల వైకుంఠపురములో వంటి బ్లాక్‌బస్టర్లు బన్నీని టాలీవుడ్ టాప్ లీగ్‌లో నిలబెట్టాయి. అల్లు అర్జున్ కెరీర్‌లో పుష్ప: ది రైజ్ ఒక మైలురాయి. ఈ చిత్రంతో ఆయన క్రేజ్ దేశ సరిహద్దులు దాటింది. తగ్గేదే లే అనే డైలాగ్ గ్లోబల్ సెన్సేషన్‌గా మారింది. ఉత్తమ నటుడిగా పుష్పరాజ్ పాత్రతో జాతీయ అవార్డు అందుకున్న మొదటి తెలుగు హీరోగా చరిత్ర సృష్టించాడు. తెలుగు సినిమా కీర్తిని దశదిశలా వ్యాపింపజేశాడు. బైకర్ కోసం రోజుకి 32 కి.మీ.. శర్వా డెడికేషన్ కు హ్యాట్సాఫ్! పుష్ప 2: ది రూల్ కూడా రికార్డుల వేటను కొనసాగిస్తూ ఆయన బాక్సాఫీస్ స్టామినాను మరోసారి నిరూపించింది. ఆ చిత్రం ఏకంగా 1800 కోట్ల వసూళ్లను సాధించి రికార్డు పరంగా ఇండియన్ బాక్సాఫీస్ వద్ద రెండవ చిత్రంగా నిలిచింది. ప్రస్తుతం బన్నీ 22వ చిత్రం అట్లీ దర్శకత్వంలో గ్లోబల్ స్థాయిలో ప్లాన్ చేస్తోన్న సంగతి తెలిసిందే. ఈ సినిమా విజయం సాధిస్తే గనుక బన్నీ ఇమేజ్ గ్లోబల్ రేంజ్ రీచ్ అవుతుంది. బన్నీ తదుపరి చిత్రాల ప్రణాళిక కూడా అంతే స్ట్రాంగ్ ఉంది. లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో రాబోతున్న 23 చిత్రాన్ని ప్లాన్ చేస్తున్నాడు. ూాశ్రీంశీ =ముఃం - ధురంధర్ 2: నిజమైన రికార్డులేనా? మ్యానిపులేషనా? అలాగే సందీప్ రెడ్డి వంగా, ఆదిద్యధర్ వంటి సంచలన దర్శకుల్ని లైన్ లో పెడుతున్నాడు. అలాగేసుకుమార్ తో -పుష్ప 3: ది రాంపేజ్ కోసం రెడీ అవుతున్నాడు. ఈ చిత్రాన్ని 2029లో పట్టాలెక్కించాలన్నది ప్లాన్ .23 ఏళ్ల ఈ సుదీర్ఘ ప్రయాణంలో బన్నీ సాధించిన విజయాలు కేవలం ఆరంభం మాత్రమే. నటుడిగా ప్రపంచ సినిమాను శాషించే స్థాయికి చేరుకోవాలన్నది బన్నీ లక్ష్యం. ఆ సాధన దిశగా ప్రణాళిక సిద్ధం చేసుకుంటున్నాడు.నటుడిగానే కాదు బన్నీ వ్యక్తిత్వం కూడా ఎంతోమందికి ఆదర్శం. క్రమశిక్షణ, కఠిన శ్రమ , అభిమానుల్లో ఆయనకు ఉన్న గౌరవం ప్రత్యేకమైన స్థానంలో నిలబెట్టాయి. సోషల్ మీడియాలో అత్యధిక ఫాలోయింగ్ ఉన్న దక్షిణాది హీరోలలో ఒకరిగా రికార్డు ఉంది. బ్రాండ్ ఎండార్స్‌మెంట్స్ లోనూ బన్నీ అగ్రగామిగా కొనసాగుతున్నాడు.

# సమ్మర్ 2026 రిలీజ్ క్యాలెండర్ మార్పులు!

వరుసగా రిలీజ్ అవుతోన్న చిత్రాలు ఓవైపు అయితే? షూటింగ్ పనుల్లో జాప్యం, ఇతర కారణాల వల్ల పలు అగ్ర హీరోల చిత్రాల విడుదల తేదీలలో ఊహించని మార్పులు చోటు చేసుకుంటున్నాయి.




2026 వేసవి టాలీవుడ్‌కు కీలకంగా మారింది. వరుసగా రిలీజ్ అవుతోన్న చిత్రాలు ఓవైపు అయితే? షూటింగ్ పనుల్లో జాప్యం, ఇతర కారణాల వల్ల పలు అగ్ర హీరోల చిత్రాల విడుదల తేదీలలో ఊహించని మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఈ మార్పులు ప్రేక్షకుల ఆసక్తిని పెంచడమే కాదు. బాక్సాఫీస్ వద్ద నెలకొనే పోటీని కూడా ప్రభావితం చేస్తున్నాయి. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తోన్న భారీ చిత్రం -పెద్ది- విడుదల తేదీ మారిన సంగతి తెలిసిందే. తొలుత మార్చి 27న భారీ ఎత్తున విడుదల కావాల్సిన చిత్రమిది. కానీ ఇప్పుడీ చిత్రం ఏప్రిల్ 30కి వాయిదా పడింది. ూాశ్రీంశీ =ముఃం - 23 ఏళ్ల నట ప్రస్థానంలో ఐకాన్ స్టార్! ూాఀజవతీఅంవఎవత్ ఆ తేదీనా రిలీజ్ అవుతుందా? లేదా? అన్న సందిగ్దత ఉంది. బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తోన్న ఈ చిత్రం పై భారీ అంచనాలు ఉండటంతో, నిర్మాతలు విడుదల తేదీని ఎంచుకోవడంలో గందరగోళానికి గురవుతున్నారు. అలాగే నేచురల్ స్టార్ నాని నటిస్తోన్న -ది పారడైస్- కూడా రిలీజ్ రేసులో వెనక్కి తగ్గింది. తొలుత మార్చిలో విడుదల కావాల్సిన యాక్షన్ థ్రిల్లర్ ని ఆగస్టు 21 వాయిదా వేసారు. ప్రేక్షకులకు నాణ్యమైన సినిమాను అందించాలన్న ఉద్దేశంతోనే ఎక్కడా రాజీ పడకుండా పని చేస్తున్నారు. కన్నడ స్టార్ యష్ కథానాయకుడిగా నటిస్తోన్న అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ -టాక్సిక్' కూడా సమ్మర్ చివరికి వెళ్లింది. ూాశ్రీంశీ =ముఃం - హీరోయిన్‌కు లాభాల్లో వాటా.. నిర్మాత పెద్ద మనసు! అంతర్జాతీయంగా తలెత్తిన అనివార్య పరిస్థితుల నేపథ్యంలో మార్చిలో రిలీజ్ అవ్వాల్సిన చిత్రాన్ని జూన్ 4కి వాయిదా వేసారు. ఈ సినిమా గ్లోబల్ రిలీజ్ కోసం మేకర్స్ ప్లాన్ చేస్తుండటంతో విడుదల తేదీ వాయిదా పడటం అనివార్యమైంది. అలాగే మెగాస్టార్ చిరంజీవి నటిస్తోన్న భారీ సోషియో-ఫాంటసీ చిత్రం -విశ్వంభర- విషయంలో కూడా ఇలాంటి మార్పులే కనిపిస్తున్నాయి. తొలుత వేసవిలో విడుదల కావాల్సిన చిత్రం జూలై నెలలో విడుదల కావడానికి సిద్ధమవుతోంది. భారీ వీఎఫ్ఎక్స్ పనులు జరుగుతుండటంతో సినిమాను మరింత మెరుగ్గా అందిం చేందుకు నిర్మాతలు కృషి చేస్తున్నారు. దీనిలో భాగంగా జూలై లో రిలీజ్ చేయాలనుకుంటున్నారు. ూాశ్రీంశీ =ముఃం - శాఖాహారంతో 'పెద్ది' బీస్ట్ లుక్ సాధ్యమేనా? ఈ విడుదల తేదీల మార్పులు పరిశ్రమలో ఆరోగ్యకరమైన పోటీని పెంచుతున్నాయి. ఒక సినిమాతో మరొకటి పోటీ పడకుండా బాక్సాఫీస్ వద్ద ప్రతి సినిమాకు తగినంత గ్యాప్ ఉండేలా చూసుకోవడం నిర్మాతల వ్యూహంలో భాగమని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇలా చేయడం వల్ల థియేటర్లలో ప్రేక్షకులు వరుసగా సినిమాలను చూసే అవకాశాన్ని కల్పిస్తుంది. మొత్తానికి 2026 సమ్మర్ బాక్సాఫీస్ ఒక క్రమ పద్ధతిలో సాగేలా కనిపిస్తోంది. ఈ గ్యాప్ లో చాలా చిన్న సినిమాలు రిలీజ్ కానున్నాయి. వాటిని తక్కువగా అంచనా వేయడానికి లేదు. కంటెంట్ ఉంటే కటౌట్ తో పని లేకుండా ఆదరణకు నోచుకుంటున్నాయి.




# నాన్న కల కోసం హీరోయిన్

సాధారణంగా మధ్యతరగతి కుటుంబాల్లో పిల్లలు డాక్టర్లో? ఇంజనీర్లో? కావాలని తల్లిదండ్రులు కోరుకుంటారు. ముఖ్యంగా సినిమా రంగుల ప్రపంచం అంటే ఒక రకమైన భయం, అభద్రతా భావం ఉండటం సహజం. కానీ నటి మాళవిక నాయర్ విషయంలో కథ పూర్తిగా భిన్నం. తన తండ్రి కన్న కలనే తన శ్వాసగా మార్చుకుని నేడు టాలీ వుడ్‌లో ప్రతిభావంతమైన నటిగా ఆమె గుర్తింపు తెచ్చుకున్నారు. సినిమా నేపథ్యం లేకపోయినప్పటికీ మాళవిక తండ్రికి వెండితెరపై మెరవాలనే బలమైన కోరిక ఉండేది. కొన్ని అనివార్య కారణాల వల్ల ఆయన నటుడు కాలేకపోయారు. 23 ఏళ్ల నట ప్రస్థానంలో ఐకాన్ స్టార్! ూాఀజవతీఅంవఎవత్ అయితే తనలో మిగిలిపోయిన ఆ అసంతృప్తిని తన కుమార్తె విజయంలో వెతుక్కున్నారు. తండ్రి ఆశయాన్ని కుమార్తెపై బలవంతంగా రుద్దకుండా ఆమెలోని నటన పట్ల ఉన్న ఆసక్తిని గమనించి ఆమెను ప్రోత్సహించి సరైన మార్గంలో నడిపించారు. చాలామంది తల్లిదండ్రులు సినిమా అంటే వద్దు అని వారించే ఈ రోజుల్లో, మాళవిక తండ్రి ఆమెకు వెన్నుముకగా నిలిచారు. కేరళకు చెందిన బ్యూటీ తెలుగులో -ఎవడే సుబ్రహ్మణ్యం-, -కల్యాణ వైభోగమే- విజేత సహా దాదాపు పది సినిమాల్లో నటించి తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకుంది. గ్లామర్ కంటే నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రలను ఎంచుకుంటూ తండ్రి గర్వపడేలా కెరీర్‌ను నిర్మించుకుంటుంది. ూాశ్రీంశీ =ముఃం - హీరోయిన్‌కు లాభాల్లో వాటా.. నిర్మాత పెద్ద మనసు! ఈ ప్రయాణం అంత సులభంగా సాగలేదు. బయటి వ్యక్తులకు సినిమా గ్లామర్ కనిపిస్తుంది కానీ దాని వెనుక ఉండే శ్రమ, ఒత్తిడి మాళవిక తండ్రికి తెలుసు. అందుకే ఆమె చదువును దెబ్బతినయకుండా సినిమా రంగంలో మెళ కువలు నేర్చుకునేలా ఆయన జాగ్రత్త పడ్డారు. తన తండ్రి తనపై ఉంచిన నమ్మకమే తనను ఈ స్థాయికి చేర్చిందని మాళవిక పలు ఇంటర్వ్యూల్లో ఎమోషనల్‌గా చెప్పుకొచ్చారు. అలాగే అమ్మడు చదవుల్లోనూ మంచి బ్రిలియంట్. పుస్తకాల పురుగు. తనకంటూ ప్రత్యేకమైన లైబ్రరీ కూడా ఉంది. చదవడం కోసమే గంటల పాటు సమయాన్ని కేటాయిస్తుంది. ూాశ్రీంశీ =ముఃం - శాఖాహారంతో 'పెద్ది' బీస్ట్ లుక్ సాధ్యమేనా? ఎవరికైనా చదవమంటే బోర్ కొడుతుంది. కానీ మాళవికను చదవుకోమంటే? ఆ చదువుకే చిరాకు పుట్టించేలా చదువుతుతుందిట. నేటి తరానికి మాళవిక నాయర్ ప్రయాణం చక్కని ఉదాహరణ. తల్లిదండ్రుల ప్రోత్సాహం, పిల్లల కృషి తోడైతే ఏ రంగంలోనైనా రాణించవచ్చని ఆమె నిరూపించారు. తన తండ్రి కన్న కలని సాకారం చేయడమే కాకుండా తనదైన సహజ సిద్ధమైన నటనతో తెలుగు ప్రేక్షకుల గుండెల్లోస్థానాన్ని పదిలం చేసుకుంటుంది. త్వరలో -బైకర్- సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇందులో అమ్మడు శర్వానంద్ కు జోడీగా నటించింది. ఈ సినిమాపై మంచి అంచనాలున్నాయి. అలాగే పాన్ ఇండియా లో రిలీజ్ అయిన -కల్కి 2898-లో కూడా మాళవిక నటించింది. -కల్కి 2- లో కూడా మాళవిక పాత్ర ఉంటుందని నమ్ముతుంది. ఎందుకంటే తనలో ట్యాలెంట్ గుర్తించి తొలుత అవకాశం ఇచ్చింది నాగ్ అశ్విన్. అప్పటి నుంచి నాగీ తన ప్రతీ సినిమాలోనూ భాగం చేస్తున్నారు.

# శాఖాహారంతో 'పెద్ది' బీస్ట్ లుక్ సాధ్యమేనా?



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తన తదుపరి చిత్రం -పెద్ది- కోసం సిద్ధం చేసిన -బీస్ట్ లుక్- ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారింది. ఒక గ్రామీణ క్రికెటర్ గా టీజర్, పోస్టర్లలో కనిపించిన చరణ్ పహిల్వాన్ గా మారడం అందరినీ ఆశ్చర్యపరిచింది. అయితే ఇటీవల బర్త్ డే సందర్భంగా విడుదలైన కొత్త టీజర్ లో పెద్ది బీస్ట్ లుక్ ఇంటర్నెట్ లో చర్చగా మారింది. కుస్తీలు పడుతూ, మట్టి అఖారాలో పహిల్వాన్‌గా చెలరేగిపోయే ఈ రఫ్ అండ్ టఫ్ లుక్ సాధించడం అంత సులభం కాదు. దీనికోసం చరణ్ గత ఎనిమిది నెలలుగా ప్రతిరోజూ తెల్లవారుజామున 5:30 గంటలకే నిద్రలేచి.. అత్యంత కఠినమైన శిక్షణతో పాటు అపారమైన క్రమశిక్షణను అనుసరించారని తెలిసింది. 5 23 ఏళ్ల నట ప్రస్థానంలో ఐకాన్ స్టార్! చరణ్ ఈ అద్భుతమైన శరీరాకృతిని కేవలం శాఖాహారం తోనే సాధించాడనేది మరో సెన్సేషన్. ఇటీవలి కాలంలో అతడు ఏ వేదికపై చూసినా అయ్యప్ప స్వామి మాల ధరించి కనిపించారు. అంటే దీక్షలో ఉండి శాఖాహారం తీసుకుంటూనే ఇది సాధించారన్నమాట. ఇది నిజంగా ఆశ్చర్యకరమైన ఫలితం. అలాగే ఈ వ్యాయామంలో -గద-ను ఎక్కువగా ఉపయోగించారని తెలిసింది. ఈ గదను ముగ్ధార్ అని కూడా పిలుస్తారు. ఇది ఒక బరువైన చెక్క. టీజర్ లో చూపించినట్టు గదను తిప్పుతూ అతడు పోరాట సన్నివేశంలో కనిపిస్తారని అర్థమవుతోంది. ూాశ్రీంశీ =ముఃం - హీరోయిన్‌కు లాభాల్లో వాటా.. నిర్మాత పెద్ద మనసు! సాధారణంగా భారీ కండలు పెంచాలంటే మాంసాహారం తప్పనిసరి అనే అభిప్రాయం చాలామందిలో ఉంటుంది. కానీ చరణ్ కేవలం శాఖాహారంతోనే ఈ స్థాయి ఫిజిక్ సాధించి అందరినీ ఆశ్చర్యపరిచారు. రసాయనాలతో కలుషితమైన పౌల్ట్రీ ఫుడ్ లేదా రసాయన మాంసాహారం వంటి విషాన్ని పక్కన పెట్టి.. ప్రకృతి సిద్ధమైన కాయగూరలు, ఆకుకూరలు, పప్పు ధాన్యాలతోనే ఇదంతా సాధ్యమని నిరూపించారు. ఆరోగ్యకరమైన భోజనంతో కూడా ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ లో బాడీని బిల్డ్ చేయవచ్చని చరణ్ చాటిచెప్పారు. బైకర్ కోసం రోజుకి 32 కి.మీ.. శర్వా డెడికేషన్ కు హ్యాట్సాఫ్! చాలా మంది స్టార్లు వెజిటేరియన్లు: గతంలో బాలీవుడ్ స్టార్లు సల్మాన్ ఖాన్, అక్షయ్ కుమార్, వివేక్ ఒబెరాయ్ వంటి వారు కూడా శాఖాహారులుగా ఉంటూనే తమ కండలను పెంచి ఫిట్ నెస్ పై అవగాహన కల్పించారు. ఇప్పుడు చరణ్ కూడా అదే బాటలో పయనిస్తూ యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు. హార్మోన్ ఇంజెక్షన్ లతో నిండిన మాంసాహారం కంటే, స్వచ్ఛమైన శాఖాహారం ఆరోగ్యానికి, శారీరక దృఢత్వానికి ఎంతో మేలు చేస్తుందని నిరూపణ అవుతోంది. క్రమశిక్షణ కలిగిన జీవనశైలి ఉంటే ఏదైనా సాధ్యమని చరణ్ -పెద్ది- లుక్ ద్వారా స్పష్టమవుతోంది. సినిమాలో చరణ్ పాత్ర తొలుత క్రికెట్ నేపథ్యంతో పరిచయమైనా.. తాజా దృశ్యాలు ఆయన కుస్తీ పడుతున్న శిక్షణను వెల్లడిస్తున్నాయి. ఏప్రిల్ 30న పెద్ది విడుదల కానుంది. ఇప్పటికే ఏఆర్ రెహమాన్ అందించిన పాటలు ప్రపంచవ్యాప్తంగా చార్ట్‌బస్టర్‌లుగా నిలిచాయి. చరణ్ పడ్డ కష్టం తెరపై ప్రతిఫలిస్తోంది. గత ఫెయిల్యూర్ నుంచి బయటపడేంతగా బాక్సాఫీస్ వద్ద పెద్ద విజయాన్ని నమోదు చేస్తాడని అభిమానులు ఆశిస్తున్నారు.